మూడపల్లిలో నిర్వహించిన సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

అ'పూర్వ' సమ్మేళనం

చందుర్తి మండలంలోని మూడపల్లి, మల్యాల ప్రభుత్వ పాఠశాలల్లో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరినొకరు పలుకరించుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఆటపాటలతో రోజంతా సందడి చేశారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. అనంతరం సమ్మేళన నిర్వహణకు సహకరించిన మడిపల్లి రంజిత్, బద్ధం మహేందర్‌రెడ్డి, పుల్కం తిరుపతి, ఇటిక్యాల మహేశ్‌ను అభినందించారు.

– చందుర్తి, ఫిబ్రవరి 25

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

రుద్రంగి, ఫిబ్రవరి 25: మండల కేంద్రంలో రోడ్డు పనుల నేపథ్యంలో సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని చందుర్తి సెస్ ఏఈ మహేశ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9నుంచి సాయంత్రం 5గంటల వరకు రుద్రంగి ఎక్స్ ప్రెస్, ఏజీఎల్ ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నామని ఆయన చెప్పారు. వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా కోలా నవీన్ గౌడ్ తండ్రి: క్రీ.శే. చిన్న గంగా గౌడ్, నివాసం, గ్రామం & మండలం తంగళ్ళపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లా గారు తంగళ్ళపల్లి గ్రామంలోని నేలమట్టం చేసిన ఇల్లు నెం. 5-43/A, (Bifurcated H.No.5-43) 208 చదరపు గజాలలో గృహ నిర్మాణం చేయుటకు లోను నిమిత్తం Cholamandalam Investment Finance Company Ltd'' సిరిసిల్ల బ్రాంచి గారిని సంప్రదించినారు. దానిలో కోలా నవీన్ గౌడ్ గారు ఇట్టి ప్రాపర్టీని వారి కుటుంబ సభ్యుల నుండి రిజిస్టర్ రిలీజ్ సేల్ డీడ్ నెం. 405/2022 ద్వారా పొందినారు. ఇట్టి డాక్యుమెంటు యొక్క ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ రిజిస్టర్ సేల్ డీడ్ నెం. 6430/2011 పోయిందని కోలా నవీన్ గౌడ్ గారు తెలిపినారు. కావున ఇట్టి ప్రాపర్టీ పై ఎవరికైనా అభ్యంతరాలు ఉన్న యెడల వ్రాత పూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరాలు లేవని భావించి సదరు లోను విషయంలో Cholamandalam Investment Finance Company Ltd'' సిరిసిల్ల బ్రాంచి వారు ప్రొసీడుకాగలరు.

ఇట్లు: Sd/- గుర్రం ఆంజనేయులు, అడ్వకేట్
ఇ.నెం.6-6-126/a/1/1, విద్యానగర్, సిరిసిల్ల
రాజన్న సిరిసిల్ల జిల్లా సెల్: 9493111341

బీఆర్ఎస్ సమావేశం విజయవంతం చేయండి

వేములవాడ రూరల్/చందుర్తి, ఫిబ్రవరి25: వేములవాడ పట్టణంలోని మహారాజ ఫంక్షన్‌హాల్‌లో ఈ నెల 27న నిర్వహించే బీఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గస్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని వేములవాడ రూరల్, చందుర్తి మండలాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోస్కుల రవి, మ్యాకల ఎల్లయ్య ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి మాజీ ఎంపీ వినోద్‌కుమార్, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ హాజరవుతారని చెప్పారు. మండల నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

'మోడల్' పిలుస్తోంది

- ఆరో తరగతిలో ప్రవేశాలకు ఆహ్వానం
- మార్చి 2వరకు దరఖాస్తుల స్వీకరణ
- ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష

వీర్నపల్లిలోని మోడల్ స్కూల్

జిల్లాలోని ఏడు మోడల్ స్కూళ్లలో ప్రవేశాల కోసం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైంది. ఆరో తరగతిలో ఒక్కో పాఠశాలలో వంద సీట్లు భర్తీ చేయనున్నారు. విద్యాబోధన ఉత్తమంగా ఉండడంతో మోడల్ స్కూళ్లలో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. స్కూళ్లకు పక్కా భవనాలు ఉండగా, విద్యార్థుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. మార్చి 2వరకు దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉండగా, ఏప్రిల్ 7న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. ఏటా విద్యార్థులు మెరుగైన జీపీఏ సాధించడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

– సిరిసిల్ల, ఫిబ్రవరి 25

జిల్లాలోని మోడల్ స్కూళ్లలో ఆరో తరగతి ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. జిల్లాలో దమ్మన్నపేట, ముస్తాబాద్, వీర్నపల్లి, కోనరావుపేట, బోయినపల్లి, ఇల్లంతకుంట, మండెపల్లి మోడల్ స్కూళ్లలో ఆరో తరగతిలో చేరేందుకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఒక్కో పాఠశాలలో ఆరో తరగతిలో వంద సీట్లతోపాటు ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీ సీట్ల భర్తీకి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

విద్యార్థులు ఆన్‌లైన్‌లో (www.telanganams.cgg.gov.in) దరఖాస్తు చేసుకోవాలి. మార్చి 3వరకు అప్లై చేసుకోవచ్చు. ఏప్రిల్ 7న ప్రవేశపరీక్ష ఉండగా, ఏప్రిల్ 2 నుంచి హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఓసీ విద్యార్థులు ₹200, దివ్యాంగులు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు దరఖాస్తు సమయంలో ₹125 ఫీజు ఆన్‌లైన్ ద్వారా చెల్లించాలి. ప్రభుత్వ, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో నిరవధికంగా 4, 5 తరగతులు చదివిన వారు, 2023-24 సంవత్సరానికి ఐదో తరగతి చదువుతున్న వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

అర్హులైన విద్యార్థులు మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి. ఉత్తమ బోధన, ఉచితంగా పాఠ్యపుస్తకాల పంపిణీతోపాటు రుచికరమైన మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. ఏటా పాఠశాల నుంచి అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నాం. విద్యార్థుల చదువులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. విద్యార్థులు ఏ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకుంటారో.. అదే పాఠశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నాం.

– రమేశ్ ప్రిన్సిపాల్, మోడల్ స్కూల్(దమ్మన్నపేట)

సంఘాలు-కార్యవర్గాలు

ఇల్లంతకుంట, ఫిబ్రవరి 25: జాతీయ మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడిగా గాలిపెల్లి గ్రామానికి చెందిన అన్నాడి సత్యనారాయణరెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ భద్రయ్య ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మాసం సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో నూతన కమిటీలను నియమించారని సత్యనారాయణరెడ్డి తెలిపారు.

గంభీరావుపేట, ఫిబ్రవరి 25: ఎమ్మార్పీఎస్ మండల నూతన కార్యవర్గాన్ని ఆదివారం జిల్లా అధ్యక్షుడు ఎలగందుల భిక్షపతి అధ్యక్షతన ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా ఎర్రోల్ల శంకర్, ఉపాధ్యక్షులుగా బెజగం రాములు, బాలమల్లు, ప్రధాన కార్యదర్శులుగా మంగలి బాలరాజు, జిల్లెల్ల స్వామి, కార్యదర్శిగా బండమీది దేవయ్య, కోశాధికారిగా రాజు, సలహాదారులుగా ఇరిగి భాను, ఎర్రోల్ల భీంరావు ఎన్నికయ్యారు.

ఎల్లారెడ్డిపేటలో విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, పక్కన తోట ఆగయ్య, ప్రజాప్రతినిధులు

ఒత్తిడిని అధిగమించేందుకే పోటీలు

- జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ
- ఎల్లారెడ్డిపేటలో ముగిసిన ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 25: మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు క్రీడాపోటీలు ఉపయోగపడతాయని జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ పేర్కొన్నారు. చీటి వాసుదేవరావు స్మారకార్థం మండల కేంద్రంలో జడ్పీటీసీ చీటి లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుండగా, ఆదివారం ముగింపు కార్యక్రమానికి చైర్‌పర్సన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఫ్రెండ్లీ పోటీలతో ఒత్తిడి దూరం అవుతుందని, క్రీడలు మానసికోల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. అనంతరం విజేతలుగా నిలిచిన టెన్నిస్ టీం, రన్నర్‌గా నిలిచిన పోలీస్ టీంకు పారితోషికంతోపాటు ట్రోఫీ అందించారు. ఇక్కడ ఎంపీపీ పిల్లి రేణుక, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు చాంద్‌పాషా, సెస్ డైరెక్టర్ వర్స కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, రిఫరీ మజీద్, సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐలు రమాకాంత్, రామ్మోహన్, రాజు, తదితరులు ఉన్నారు.

బాలరాముడి సేవలో ఆవునూర్ మహిళలు

అయోధ్యలో బాలరాముడి ఆలయం వద్ద ఆవునూర్ మహిళలు

ముస్తాబాద్, ఫిబ్రవరి 25: ఆవునూర్ గ్రామానికి చెందిన 12మంది మహిళలు అయోధ్యలో బాలరాముడి దర్శనానికి వెళ్లారు. ఆదివారం వారు అయోధ్యకు చేరుకొని దైవదర్శనం చేసుకున్నారు. అనంతరం ఒక రోజు సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇక్కడ జ్యోతి, మధుమిత, గాయత్రి, చంద్రకళ, లావణ్య, స్వప్న, భాగ్య ఉన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఏనుగు మనోహర్‌రెడ్డి

కోనరావుపేట, ఫిబ్రవరి 25: నిజామాబాద్ గ్రామంలో కేతిరెడ్డి లక్ష్మారెడ్డి ఇటీవల మృతిచెందగా, బాధిత కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. లక్ష్మారెడ్డి మృతికి గల కారణాలను వారి కుమారులు రవీందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డిని అడిగి తెలుసుకొని, ప్రగాఢ సానూభూతి వ్యక్తం చేశారు.

బోనాలతో ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్తున్న మహిళలు

ఘనంగా పోచమ్మ బోనాలు

కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనలో భాగంగా ఆదివారం గ్రామస్తులు పోచమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. డప్పుచప్పుళ్లు, బైండ్ల పూజారుల ఆటపాటలతో మహిళలు ఇంటికో బోనంతో ఊరేగింపుగా అమ్మవారికి ఆలయానికి తరలివెళ్లారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి కుటుంబసమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే ఆలయంలో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ ఎంపీపీ చంద్రయ్యగౌడ్, మాజీ సర్పంచ్ ఆరె లత, తదితరులు ఉన్నారు.

– కోనరావుపేట, ఫిబ్రవరి 25

వయోవృద్ధులకు మెరుగైన సేవలందించాలి

వయోవృద్ధుల ఆశ్రమంలో మాట్లాడుతున్న కమిషనర్ శైలజ

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 25: వయోవృద్ధులకు మెరుగైన సేవలందించాలని సీనియర్ సిటిజన్స్, వెల్ఫేర్ ఆఫ్ ట్రాన్స్‌జెండర్ శాఖ కమిషనర్ శైలజ సూచించారు. ఈ మేరకు ఆదివారం తంగళ్లపల్లి మండలం మండెపల్లి శివారులోని వయోవృద్ధుల ఆశ్రమాన్ని ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమం నిర్వహణ, వృద్ధులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. వయో వృద్ధులతో మాట్లాడి, యోగ క్షేమాలు తెలుసుకున్నారు. వసతులపై ఆరా తీశారు. వయోవృద్ధులకు అవసరమైన సేవలు అందించాలని, గుడ్లు, అరటి పండ్లు అందివ్వాలని సూచించారు. వారికి ఏమైనా కుటుంబ వివాదాలుంటే అధికారులతో మాట్లాడి సత్వరమే పరిష్కరించేలా చూడాలని కమిషనర్ ఆదేశించారు. అంతకుముందు కిచెన్ గార్డెన్ సందర్శించి, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సత్రం సేవలు దినదినాభివృద్ధి చెందాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- పలు అభివృద్ధి పనులు ప్రారంభం

సత్రంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, ఫిబ్రవరి 23: పట్టణంలోని ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్ర సంఘం సేవలు దినదినాభివృద్ధి చెందాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. ఆదివారం శ్రీ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్ర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఆధునికరించిన కల్యాణ మండపాన్ని ఆదివారం ఆయన ప్రారంభించి, మాట్లాడారు. సత్రం ఆధ్వర్యంలో అభివృద్ధి పనులను ప్రారంభించడం సంతోషకరమని తెలిపారు. ఈ నిత్యాన్నదాన సత్రం వేములవాడ పట్టణంతో పాటు కాశీలో కూడా ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంకా దినదినాభివృద్ధి చెందుతూ మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. వాసవీ నిత్యాన్నదాన ట్రస్టు అధ్యక్షుడు బుస్స శ్రీనివాస్ చేసిన సేవలకు గానూ కృషి రత్న అవార్డు పొందడంతో అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సత్రం అధ్యక్షుడు బుస్స శ్రీనివాస్, కట్కూరి శ్రీనివాస్, కిషన్, నగుబోత్ రవీందర్,జనార్ధన్, దైత కుమార్, సత్రం మేనేజర్ మడూరి శ్రీనివాస్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘిస్తే చర్యలు

మెట్‌పల్లి, ఫిబ్రవరి 25: బీఆర్ఎస్ క్రమశిక్షణకు ప్రతీక అని, ఎవరైనా ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పార్టీ మెట్‌పల్లి పట్టణాధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు హెచ్చరించారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్ఎస్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుడు పన్నాల మాధవరెడ్డి గత శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కోవర్టుగా పని చేసి బీఆర్ఎస్‌కు నష్టం చేయాలని యత్నించాడన్నాడు. పూర్తి ఆధారాలను జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు దృష్టికి తీసుకొచ్చామన్నారు. మాధవరెడ్డిని ఒకసారి మందలించి వదిలేసినా, మళ్లీ అదే తీరును అవలంభిస్తూ బీఆర్ఎస్ కు నష్టం చేసేలా వ్యవహరిస్తున్నాడన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ భర్తపై తప్పుడు ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమన్నారు. ఆరోపణలను రుజువు చేయాలని, లేని పక్షంలో చట్టపరమైన చర్య లు తీసుకుంటామన్నారు. అదే విధంగా జిల్లా అధ్యక్షుడి ఆదేశాలతో పన్నాల మాధవరెడ్డిని బీఆర్ఎస్ నుంచి సస్పెండ్ చేస్తున్న ట్లు ప్రకటించారు. బీఆర్ఎస్ తరపున పాం దిన మున్సిపల్ కోఆప్షన్ పదవికి మాధవరెడ్డి రాజీనామా చేయాలన్నారు.

సివిల్ సర్వీసెస్ శిక్షణపై అవగాహన

కమాన్‌చౌరస్తా, ఫిబ్రవరి 25: జిల్లా కేంద్రంలోని నారాయణ జూనియర్ కళాశాలలో సివిల్ సర్వీసెస్ శిక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ జూనియర్ సివిల్ జడ్జి దామెర్ల ప్రీతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆత్మ నిబ్బరంతో కష్టపడి చదివితే ప్రతి విద్యార్థి అనతి కాలంలో అనుకున్న లక్ష్యం సాధించగలుగుతారని సూచించారు. కార్యక్రమంలో నారాయణ సివిల్స్ అకాడమీ డీన్ మనోజ్ కుమార్, ఏజీఎం సింగారెడ్డి, ప్రిన్సిపాల్ మంజులారెడ్డి, కరీంనగర్ నారాయణ జూనియర్ కళాశాల ఏజీఎం తిరుపతి, అసోసియేట్ డీన్ రమేశ్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఆర్ సీతారామరాజు, నారాయణ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టులో సుంకె పూజలు

ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దంపతులు

మల్యాల(కొడిమ్యాల), ఫిబ్రవరి 25: కొండగట్టు ఆంజనేయ స్వామిని ఆదివారం చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్-దీవెన దంపతుల పెళ్లి రోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి ఆశీర్వచనాలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మేన్నేని స్వర్ణలత, నాయకులు జనగాం శ్రీనివాస్, సుదర్శన్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★హైదరాబాద్‌లో అర్జెంటుగా కొండాపూర్‌కి సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం, భోజనం, వసతి కలదు. సంప్ర: 9392663777, 9246663777, 9290003999.
NT-313897-All

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

PLOT FOR SALE

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, మౌంట్ ఒపేర, గ్రీన్ సిటీ, సుచిరిండియాలో ప్లాట్లు కొనబడును. నో Brokrs. 9553973999 / 6303049720.
NT-313892

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311956-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

సొసైటీల అభివృద్ధికి కృషి

- మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- సొసైటీ కార్యాలయ భవనం, గోదాములు ప్రారంభం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, ఫిబ్రవరి25: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పష్టం చేశారు. ఆదివారం నుస్తులాపూర్ గ్రామంలోని సొసైటీ కార్యాలయ భవనం, గోదాములను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కేంద్రంలో మోదీ ప్రభుత్వం వచ్చాక బ్యాంకులను అస్తవ్యస్తం చేశారని, ఎగవేత దారులకు మోదీ అండగా నిలిచారని ఆరోపించారు. అలాంటి బ్యాంకుల్లో మన నగదు డిపాజిట్ చేస్తే మన డబ్బు కూడా పోతుందని, రైతులు సొసైటీలోనే డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. దీనివల్ల సొసైటీ అభివృద్ధి చెందుతుందన్నారు. త్వరలో ఆరు గ్యారెంటీల్లో భాగంగా మరో రెండింటిని ప్రియాంక గాంధీ చేతుల మీదుగా అమలు చేస్తామని చెప్పారు. సొసైటీని అభివృద్ధి చేసిన నుస్తులాపూర్ సొసైటీ చైర్మన్ గుజ్జుల రవీందర్ రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

పోలంపల్లి రూపురేఖలు మారుస్త

పోలంపల్లికి ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామ రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హామీ ఇచ్చారు. గ్రామంలో రూ.3 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన వీధి లైట్లను ఆదివారం సాయంత్రం ఆయన ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు.

వైభవంగా మత్స్యగిరీంద్రుడి బ్రహ్మోత్సవాలు

స్వామివారికి చక్రస్నానం చేయిస్తున్న వేదపండితులు

శంకరపట్నం, ఫిబ్రవరి 25: కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం శ్రీనీలాదేవి, భూదేవి సమేతుడైన శ్రీమత్స్యగిరీంద్రస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. క్యూలో బారులు తీరారు. వేద పండితులు ఉదయం పవిత్ర పుష్కరిణిలో స్వామి వారికి చక్రస్నానం చేయించారు. ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం మహాపూర్ణాహుతి అనంతరం నాకబలి నిర్వహించారు. ఈ సందర్భంగా వేదికను తీరొక్క అందమైన పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. భక్తులు పుష్కరిణిలో పవిత్ర స్నానాలు ఆచరించారు.

ముగిసిన మెగా క్రికెట్ టోర్నీ

సిరిసిల్ల రూరల్, ఫిబ్రవరి 25: తంగళ్లపల్లి మండలం సారంపల్లిలో బీఆర్ఎస్ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్ ఆధ్వర్యంలో చేపట్టిన మెగా క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. టోర్నీ విజేతగా రాయల్ చాలెంజర్ జట్టు, రన్నరప్‌గా స్ట్రైకర్ టీమ్‌లకు నగదు బహుమతితోపాటు కప్‌నుబీఆర్ఎస్ సీనియర్ నేత బొల్లి రామ్మోహన్ అందజేశారు. క్రీడలతోనూ ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. క్రికెట్ టోర్నీ నిర్వహించిన రామ్మోహన్, ఆర్గనైజర్లకు క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ మాజీ సర్పంచ్ కొయ్యడ రమేశ్, మైనార్టీ నేత అబుబకర్,అమర్‌రావు, రాజేశ్వర్‌రావు, వినేశ్, నవీన్, అన్వర్, నిఖిల్, రమేశ్ ఉన్నారు.

క్రీడాకారులకు ట్రోఫీ అందజేస్తున్న సీనియర్ నేత రామ్మోహన్